



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
డిసెంబరు 8, 2023

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 10 వెల 4/-


# రేవంత్ అనే నేను



## కొలువుదీరిన తెలంగాణ నూతన ప్రభుత్వం

- తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం
- పూలరథంపై సోనియాతో కలిసి వేదిక వద్దకు
- వేదికపై ఖర్గే, సోనియా, రాహుల్, ప్రియాంక సహా సీనియర్ నేతలు
- రేవంత్ చేత ప్రమాణం చేయించిన గవర్నర్

'ఎనుముల రేవంత్ రెడ్డి అనే నేను శాసనం ద్వారా నిర్మితమైన, భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత చూపుతానని, దేశ సార్వభౌమత్వాన్ని, సమగ్రతను కాపాడతానని..' చెబుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఎల్బీ స్టేడియంలో ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఈ కార్యక్రమం జరిగింది. తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. తెలంగాణ ఉపముఖ్యమంత్రిగా మల్లు భట్టి విక్రమార్క, మంత్రులుగా ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వర్ రావు, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రమాణం చేస్తున్నారు. తెలంగాణ ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలతో కిక్కిరిసిన ఎల్బీ స్టేడియంలో కోట్లాది ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా సంక్షేమ ప్రభుత్వం కొలువుదీరింది.

## ఆరు గ్యారంటీలపై మొదటి సంతకం

# యువతరం కోసమే నా పోరాటం



- ఎన్నికల గురించి ఎప్పుడూ ఆలోచించను
- 151 సీట్లతో వైసీపీని గెలిపించినా ఇప్పటి వరకూ ఒక్కటీ సరైనా ఉద్యోగం ఇవ్వలేదు
- నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్నారు
- విశాఖ స్టీల్‌ప్లాంట్ పోరాటం.. అన్ని జిల్లాలను ఏకం చేసింది
- విశాఖ ఉక్కు అంశం భావోద్వేగంతో కూడినది
- జనసేన అధినేత పవన్ కల్యాణ్

విశాఖపట్నం

ఏఎస్ రాజా గ్రౌండ్‌లో జనసేన బహిరంగ సభలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ మాట్లాడుతూ వైసీపీ సర్కారుపై విమర్శలు గుప్పించారు. 151 సీట్లతో వైసీపీని గెలిపించినా ఇప్పటి వరకూ ఒక్కటీ సరైనా ఉద్యోగం ఇవ్వలేదని, నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్నారని పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ పోరాటం.. అన్ని జిల్లాలను ఏకం చేసిందని, విశాఖ ఉక్కు అంశం భావోద్వేగంతో



# అవి చైనా న్యుమోనియా కేసులు కావు

- చైనాలో వ్యాప్తిస్తున్న చిన్న పిల్లల న్యుమోనియా కేసులతో ముడిపెడుతూ ప్రచురించిన మీడియా కథనాలు
- ఎయిమ్స్‌లో బయటపడ్డ న్యూమోనియా కేసులకు చైనాలోని కేసులకు ఎటువంటి సంబంధం లేదు
- కథనాలు తప్పుదోవ పట్టించే అసత్యాలని స్పష్టం

# ఇంద్రకీలాద్రిపై రూ. 216 కోట్ల అభివృద్ధి పనులు

- దుర్గగుడి అభివృద్ధికి సీఎం జగన్ శంకుస్థాపన
- రూ. 57 కోట్ల రాష్ట్ర నిధుల్లో రూ. 30 కోట్లతో అన్నప్రసాద భవన నిర్మాణం
- రూ. 27 కోట్లతో ప్రసాదం పోటు భవన నిర్మాణం
- రూ. 13 కోట్లతో ఎలివేటెడ్ క్యూ కాంప్లెక్స్
- రూ. 15 కోట్లతో రాజగోపారం ముందు భాగం వద్ద మెట్ల నిర్మాణం
- రూ. 23.50 కోట్లతో దక్షిణాన అదనపు క్యూ కాంప్లెక్స్
- రూ. 7. 75 కోట్లతో కనకదుర్గానగర్ ప్రవేశం వద్ద మహారాజ ద్వార నిర్మాణం
- రూ. 18.30 కోట్లతో మల్లికార్జున మహా మండపం వద్ద క్యూ కాంప్లెక్స్ మార్పు



ఇంద్రకీలాద్రి

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 216 కోట్ల రూపాయలతో కనక దుర్గగుడి అభివృద్ధి కార్యక్రమాలకు గురువారం ఉదయం శంకుస్థాపనలు చేశారు. శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయ పునఃనిర్మాణానికి రూ. 5.60 కోట్లు, ఇంద్రకీలాద్రిపై కొండ రక్షణ



## యుద్ధంలో పాక్ సాయం కోరిన హమాస్

- ఇజ్రాయెల్ దారుణాన్ని ఆపగల శక్తి పాక్‌కు ఉంది
- ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంలో పాలస్తీనియన్లు ఎన్నో త్యాగాలు చేశారు



## అంగన్వాడి సెంటర్లలో అన్నప్రాసన, అక్షరాభ్యాసాలు

చింతపల్లి, వార్తమిర్రర్ డిసెంబర్ 7చింతపల్లి మండలంలోని రోటిగడ్డ తండ, కుర్మేడు అంగన్వాడి సెంటర్లలో చిన్నారులకు అక్షరాభ్యాసం అదేవిధంగా అన్నప్రాసన నిర్వహించి, అనంతరం గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య లక్ష్మి భోజనం అందించి పిల్లలకు గురువారం హెల్త్ చెకప్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జ్ఞానేశ్వరి, సుగుణ, కురుమేడు సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి, అంగన్వాడీ టీచర్లు దురెశ్వరి, బి వెంకటమ్మ  కవిత, మమత, పారిజాత, ఆయాలు ధనమ్మ జ్యోతి, స్వరూప మణేమ్మ, హెల్త్ సిబ్బంది, ఆశాలు, గర్భిణీలు, తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



## మిర్యాలగూడ లో చిన్న వర్షానికి
## చెరువును తలపిస్తున్న నూతన నిర్మాణ రోడ్లు

మిర్యాలగూడ, డిసెంబర్ 7:- ( వార్త మిర్రర్)య్యయ్యయ్య- మిర్యాలగూడ మునిసిపల్ కార్యాలయం ముందు లోప భూయిష్టంగా నిర్మించిన సీసీ రోడ్డు వల్ల కార్యాలయం ముందు, లోపల వర్షం వచ్చినప్పుడల్లా నీరు నిలుస్తున్నాయి. ఇదివరకు ఉన్న రోడ్డు పై 6ఇంచులు సీసీ రోడ్డు నిర్మించారు. దీంతో మునిసిపల్ కార్యాలయం ఆవరణ కిందికి అయ్యింది. సీసీ రోడ్డు నిర్మించిన అధికారులు కార్యాలయం ప్రహరీ గోడ వెంట డ్రైనేజ్ నిర్మించని కారణంగా వర్షపు నీరు బయటకు వెళ్ళకుండా, రోడ్డు పై పడ్డ వర్షం రోడ్డుపైనే ఉండిపోతున్నాయి. అనేక వార్డుల్లో రోడ్లే లేవని అక్కడ నిర్మించకుండ ఉన్న రోడ్డుపైనే రోడ్డు అది కూడ అస్తవ్యస్తంగా నిర్మించడం వల్ల పాదచారులు వాహన దారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.




## భేటీ బచావో బేటి పడావో కార్యక్రమం పై సమీక్ష

మిర్యాలగూడ, డిసెంబర్ 7:-( వార్త మిర్రర్) బాలికల లింగ నిష్పత్తి పెరుగుదలపై అవగాహన కల్పించాలని నల్గొండ జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి కోరారు. గురువారం సీడీపీఓ మమత అధ్యక్షతన మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ లోని టీచర్లకు మిర్యాలగూడ వాసవి భవన్ లో ప్రాజెక్ట్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో  మహిళా సాధికారత గురించి మాట్లాడుతూ పిల్లల లింగ నిర్ధారణ పరీక్షలు నివారణ, భ్రూణ హత్యలు జరగకుండా అవగాహన కల్పించాలని, బాలికల లింగ నిష్పత్తి పెరుగుదలపై అవగాహన కల్పించాలని, బాలికలపై అరాచకాలు నివారణ గురించి వివరించారు. తల్లిదండ్రులు లేని పిల్లలను కస్తూర్బా బాలికల విద్యాలయంలో లేదా బాలసధనంలో చేర్పించాలని చెప్పారు. అదేవిధంగా మిర్యాలగూడ సిడిపిఓ ఆర్.మమత  మాట్లాడుతూ బాల్య వివాహాల నివారణ గురించి మాట్లాడుతూ హెల్ప్ లైన్ నంబర్ ల గురించి తెలిపారు. అదేవిధంగా అంగన్వాడీ టీచర్లు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించి కిశోర బాలికలకు, గర్భిణీలకు, బాలింతలకు అవగాహన కల్పించారు. అంగన్వాడీ టీచర్లు ప్రీ స్కూల్ కార్యక్రమాలపై అవగాహన కలిగి ఉండాలని వివరించారు. అదేవిధంగా డిహెచ్ఇడబ్లు సునిత మాట్లాడుతూ మహిళల రక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. పోషన్ అభియాన్ జిల్లా కో ఆర్డినేటర్ సతీష్ మాట్లాడుతూ పిల్లల్లో గల అతి తీవ్ర లోపపోషణ(ఎస్ఎఎం), తీవ్ర పోషణ లోపం(ఎంఎఎం) గురించి అవగాహన కల్పించి, వారికి తగిన పౌష్టికాహారం అందించి, పిల్లల పోషణ లోప స్థితి నుండి ఆరోగ్యవంతమైన పిల్లలుగా మార్చాలని చెప్పారు.సమావేశంలో సూపర్ వైజర్లురేవతి, లీలా కుమారి, మాధవి, రాధిక, నజీమా బేగం, పద్మ, సుశీల, జ్యోతి,డిపిఎ సైదమ్మ, బిసి కవితఅంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



## అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళ్లామ్
## మహేశ్వరంలో తిరుగులేని నాయకురాలుగా సబితమ్మ

మహేశ్వరం వార్త మిర్రర్ డిసెంబర్ 7 : మహేశ్వరం నియోజకవర్గంలో తిరుగులేని నాయకురాలుగా మాజీమంత్రి ప్రస్తుత శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి తన ఉనికిని మరొకసారి చాటుకొని మహేశ్వరం శివగంగ ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అంతేకాకుండా తన రాజకీయ ప్రస్థానంలో ఇది ఐదోసారి శాసనసభ్యురాలుగా మహేశ్వరం నియోజకవర్గంలో హైట్రిక్ సాధించిన ఘనత సబితా ఇంద్రారెడ్డి గారిది.మహేశ్వరం మండలం హెడ్ క్వార్టర్ లో నిర్వహించిన విజయోత్సవ సభకు విచ్చేసిన మాజీ మంత్రికి ప్రస్తుత శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డ కి భారీగా తరలివచ్చి ఘన స్వాగతం పలికిన మహేశ్వరం మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా పాల్గొన్నారు.సబితమ్మ మాట్లాడుతూ మీరు చూపించిన ఆదర అభిమానం ప్రేమ వెలకట్టలేనిదని మీరిచ్చిన గెలుపు మీరిచ్చినటువంటి మెజారిటీని నా గుండెలో చిరస్థాయిగా నిలిచిపోతాయని సబితా ఇంద్రా రెడ్డి పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆంగోత్ రాజు నాయక్,కర్రోళ్ల చంద్రయ్య,నిమ్మగూడెం సుదీర్ గౌడ్,మునగపాటి నవీన్,పోల్కం బాలయ్య,ఎం ఏ సమీర్,హాజీబాబా,మల్లేష్ యాదవ్,కర్నాటి మనోహర్,కడమోని ప్రభాకర్,కూన యాదయ్య,దుడ్డు కృష్ణా,అంబయ్య యాదవ్,దిద్దేలా అశోక్,మిద్దిటి బాల్రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్
## టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్యగౌడ్





వార్త మిర్రర్, యాదాద్రి: అంబేద్కర్ ఆశయ సాధనకు నేటితరం యువత కృషి చేయాలని టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ పేర్కొన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా బుధవారం వడాయి గూడెం లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముత్తయ్య గౌడ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన కమిటీ జిల్లా అధ్యక్షులు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ గౌడ్ , సీనియర్ జర్నలిస్ట్ బద్దుల మురళీకృష్ణ యాదవ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి జక్కుల చంద్రయ్య యాదవ్ యువజన నాయకులు బబ్బూరి చిన్న సుమన్ (డుమ్ము) , గుండు రవి గౌడ్ , నోముల నర్సింహా యాదవ్ (సీఈఓ) , పబ్బాల చిన్న వంశరాజ్, మాటూరి శంకర్ , ఎంఆర్పీఎస్ నాయకులు కోట సుధాకర్ , చంద్రశేఖర్ (సిఎం) , లక్ష్మయ్య ,  గ్రామ వార్డు నెంబర్లు కోట స్వామి దాసు , పోచయ్య , కోఆప్షన్ సభ్యులు  గ్రామస్తులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి పట్టం కట్టిన మహేశ్వరం ప్రజలు

**అభివృద్ధి - ప్రజాభిమానమే సబితమ్మ విజయానికి కారణం**

**సబితమ్మను గెలిపించిన మహేశ్వరం, మీర్పేట  ప్రజలకు ధన్యవాదాలు**

**అమీర్పేట 16వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల అనిల్ యాదవ్**





వార్త మిర్రర్  - బాలాపూర్ :  అభివృద్ధికి మహేశ్వరం నియోజకవర్గం ప్రజలు  పట్టం కట్టారని, అభివృద్ధి అన్నది మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తోనే సాధ్యమని ప్రజలు విశ్వసించారని మీర్పేట మున్సిపల్ కార్పొరేషన్ 16 వ డివిజన్ కార్పొరేటర్  ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ అన్నారు.  మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధికి  గత ఐదేళ్లుగా సబితా ఇంద్రారెడ్డి అవిశ్రాంతంగా కృషి చేశారన్నారు. మున్సిపాలిటీల పరిధిలో  మెరుగైన మౌలిక వసతుల కల్పనకు  వందల కోట్ల రూపాయలను వెచ్చించి  రోడ్లు, డ్రైనేజీ వసతి, మంచినీటి సౌకర్యం  కల్పించిన ఘనత ఆమెకే దక్కుతుందని చెప్పారు. అలాగే చెరువుల సుందరీకరణ, ట్రంకు లైన్ల నిర్మాణంతో పాటు మహేశ్వరం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపేందుకు కృషిచేసిన  సబితమ్మను ప్రజలు తమ గుండెల్లో పెట్టుకున్నారని  చెప్పారు. ముచ్చటగా మూడవసారి అత్యధిక మెజారిటీతో సబితా ఇంద్రారెడ్డిని గెలిపించిన మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు, ప్రత్యేకించి మీర్పేట  మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్ల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులతోపాటు  సబితమ్మ గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా  ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. సబితమ్మకు హ్యాట్రిక్ విజయాన్ని అందించిన మహేశ్వరం నియోజకవర్గ ప్రజలందరికీ మెరుగైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అందించేందుకు అహర్నిశలు  కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

# క్రిష్టో బాల్ నేషనల్ సెలక్షన్లో
# సమస్తాన్ ముద్దుబిడ్డ సికిలమెట్ల తరుణి ఎంపిక.!








యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : ఉప్పల్ గ్లోబల్ ఇండియన్ ఇంటర్నేషనల్ స్కూల్ నుంచి క్రిష్టోబాల్ నేషనల్ సెలక్షన్లో ఎంపికైన యాదాద్రి భువనగిరి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు సికిల మెట్ల శ్రీహరి చిన్న కూతురు ఎంపిక .! గ్లోబల్ ఇండియన్ ఇంటర్నేషనల్ స్కూల్ క్రిష్టోబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన గేమ్స్ లో ఎంపికైన సికిల మెట్ల తరుణి ఎంపిక పట్ల పాఠశాల యజమాన్యం తదితరులు వర్షం ప్రకటించారు 14 15 16 17 రాజస్థాన్లో నిర్వహించనున్నారు ఈ సందర్భంగా యాదాద్రి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు శికిలమెట్ల శ్రీహరి మాట్లాడుతూ తన కూతురు నేషనల్ స్థాయిలో ఎంపిక కావడం వల్ల ఆనందం వ్యక్తం చేశారు ప్రతి విద్యార్థి విద్య తో పాటు క్రీడల్లో రాణించాలని తెలిపారు సికిలమెట్ల శ్రీహరి నా కూతురు నేషనల్ లెవెల్ లో నిర్వహించిన సెలక్షన్లో సెలెక్ట ఎన్నిక కావడం  గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది సర్పంచ్ శ్రీహరి అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని పుట్టిన ఊరుని మన ప్రాంతాన్ని ప్రతి ఒక్కరు పేరు తీసుకురావాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.



## మిర్యాలగూడ ఎమ్మెల్యేగా
## ఎన్నికైన బి ఎల్ ఆర్ ను అభినందించిన  రాహుల్ గాంధీ

మిర్యాలగూడ, డిసెంబర్ 7:- ( వార్త మిర్రర్ ) కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులు రాహుల్ గాంధీని నూతనంగా ఎన్నికైన మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా ప్రమాణ స్వీకారోత్సవం చేస్తున్న మంత్రులతోపాటు మిర్యాలగూడ నియోజకవర్గంలో భారీ మెజార్టీతో బత్తుల లక్ష్మారెడ్డి నీ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పాటుపడాలని అన్నారు. ఈయన పక్కన మంత్రి కోటిరెడ్డి వెంకటరెడ్డి ఉన్నారు. నియోజకవర్గ ప్రజలు తనపై చూపిన ఆదరణకు అభినందనలు తెలియజేస్తున్నట్టు లక్ష్మారెడ్డి తెలిపారు.

## పొన్నం ప్రభాకర్ అనే నేను
## రాష్ట్ర మంత్రిగా ప్రమాణం చేసిన పొన్నం ప్రభాకర్

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం శాసనసభ్యులుగా ఎన్నికైన పొన్నం ప్రభాకర్ రాష్ట్ర మంత్రిగా గురువారం ప్రమాణ స్వీకారం చేయడంతో నియోజకవర్గం ప్రజల్లో ఆనందం వెల్లి వెలిసింది. తెలంగాణ ఉద్యమంలో పార్లమెంటులో జరిగిన పవర్ స్ప్రే దాడిలో గాయపడి దేశవ్యాప్తంగా ఈయన ప్రాచుర్యం పొందడం,ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన పొన్నం ప్రభాకర్ బి సినేతగా గుర్తింపు ఉండడం, పైగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి ప్రాతినిధ్యంలో భాగంగా  పొన్నం ప్రభాకర్ కు రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించడం పట్ల నియోజకవర్గ ప్రజలు ఆనందం కనబరుస్తున్నారు. 2009లో హుస్నాబాద్ నియోజకవర్గ ఏర్పడినప్పటి జరిగిన మూడు సార్వత్రిక ఎన్నికల నుండి అంతకముందు ఇందుర్తి నియోజకవర్గంలో జరిగిన మధ్యంతర, సార్వత్రిక ఎన్నికలు కలిపి ఎనిమిది మార్లు ఎన్నికలు జరిగిన అప్పట్లో గెలుపొందిన శాసనసభ్యులు ఎవరికీ రాష్ట్ర మంత్రివర్గంలో ప్రాతినిధ్యము లభించలేదు. పైగా ఈ ప్రాంతంలో పూర్వపు రోజుల్లో అధికార పార్టీకి చెందిన అభ్యర్థులు కాకుండా ఇతరులు పలుమార్లు ఇక్కడ గెలుపొందడం విశేషం. అధికార పార్టీకి చెందిన అభ్యర్థులు గెలుపొందిన ఒకటి రెండు సందర్భాల్లో సహితం మంత్రివర్గములో ప్రాధాన్యత దక్కలేదు. సిపిఐ కి చెందిన చాడా వెంకటరెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికైన సందర్భంగా ఆ పార్టీ శాసన సభాపక్షం నేతగా నియమితులయ్యారు. అలాగే టిఆర్ఎస్ పార్టీ నుండి ఎన్నికైన ఒడితల సతీష్ కుమార్ పార్లమెంట్ కార్యదర్శిగా నియమితులయ్యారు.కాని రాష్ట్ర మంత్రివర్గంలో మాత్రం ప్రాతినిధ్యం ఈ ప్రాంతానికి దక్కలేదు. ప్రస్తుతం శాసనసభ్యులుగా గెలుపొందిన పొన్నం ప్రభాకర్ కు రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించడం, బిసి శాఖను కేటాయించడం పట్ల ఈ ప్రాంత ప్రజలు  హర్షం కనబరుస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మిఠాయిలు పంచి ఆనందాన్ని పంచుకున్నారు.



## రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం కు బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి, డిసెంబర్07:ఈరోజు హైదరాబాదులో జరిగే సీఎం రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం కు బయలుదేరిన మేడిపల్లి మరియు భీమవరం మండల కాంగ్రెస్ నాయకులు మేడిపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏనుగు రమేష్ రెడ్డి , భీమవరం మండలం కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఉరుమడ్ల లక్ష్మణ్, జిల్లా జనరల్ సెక్రటరీ నేరేటి మల్లేశం, దుంపటి నరసయ్య, ఉప్పల కొమురయ్య ,మండల ఉపాధ్యక్షుడు ఎండి సయ్యద్, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు దాసరి గణేష్ ,ఎస్ఎస్ఎల్ మండల అధ్యక్షుడు మిట్టపల్లి రాజారెడ్డి, మధు, బొడ్డు దామోదర్ ,తునికి ఆదిరెడ్డి ,శ్రీనివాస్ ,చొప్పెర తిరుపతి, దామోదర్ మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు ప్రమాణ స్వీకారానికి వెళ్లారు.



## మహేశ్వరం నియోజకవర్గ ప్రజల గుండె చప్పుడుగా పనిచేస్తా

## మూడోసారి ఎమ్మెల్యేగా

## గెలిపించిన ప్రజలకు ఒక సేవకురాలిగా సేవ చేస్తా

## గ్రామాల అభివృద్ధి-సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళ్తా

## మహేశ్వరం లో జరిగిన విజయోత్సవ సభలో సబితమ్మ

మహేశ్వరం వార్త మిర్రర్ డిసెంబర్ 7 : గత తొమ్మిదిన్నర ఏళ్ల కాలంలో ఈ ప్రాంతంలో జరిగిన అభివృద్ధిను చూసి గెలిపించిన ప్రజలందరికీ మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. రానున్నది ఎన్నికల కాలమని, అన్ని ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. నన్ను గెలిపించిన ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తానని పేర్కొన్నారు.ప్రతి గ్రామంలో పర్యటిస్తానని,ప్రజల కష్టసుఖాల్లో ఉంటామన్నారు. నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ముందుకెళ్తానని,అందరికీ అండగా ఉంటానన్నారు.తన గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.అభివృద్ధిలో సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు,కార్యకర్తలు, అభిమానులు సబితా ఇంద్రారెడ్డి గారిని ఘనంగా సన్మానించారు. వారందరికీ సబితమ్మ ధన్యవాదాలు తెలిపారు.అంతకుముందు దేవాలయంలో పూజలు నిర్వహించారు, అనంతరం భారీ ర్యాలీగా సమావేశ స్థలానికి తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆంగోత్ రాజు నాయక్,కర్రోళ్ల చంద్రయ్య,నిమ్మగూడెం సుదీర్ గౌడ్,మునగపాటి నవీన్,పోల్కం బాలయ్య,ఎం ఎ సమీర్,మల్లేశ్ యాదవ్,మీనాజ్ పటేల్,కూన యాదయ్య,దుడ్డు కృష్ణా,మిద్దిటి బాల్రాజ్ తదితరులు పాల్గొన్నారు.



## సచివాలయంలో మీడియా పాయింట్ ఏర్పాటు పై జర్నలిస్టుల ప్రశంస

## జర్నలిస్టులు హక్కులు సంరక్షించాలంటు విజ్ఞప్తి

## ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రెస్ మీట్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 7రాయికల్: పట్టణంలోని శివాజీ రెడ్డి గార్డెన్ లో ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ పాత్రికేయ సమావేశం నిర్వహించారు. నూతన ప్రభుత్వం రాష్ట్ర సచివాలయంలో మీడియా పాయింట్ ఏర్పాటు చేసి సామాన్యులకు సైతం అనుమతి కల్పించడం, మరియు ప్రగతి భవన్ ను అంబేద్కర్ భవన్ గా మార్చి ప్రజాదర్బార్ నిర్వహిస్తానని ప్రకటించడం పట్ల ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ అభినందనలు తెలిపింది.ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా నిలిచే మీడియా పత్రికా మాధ్యమాలు గత తొమ్మిది సంవత్సరాలుగా అనేక నియంతృత్వానికి లోనయ్యాయి.కనీసం ప్రభుత్వపరంగా వచ్చే ప్రకటనలు కూడా నోచుకోలేని సందర్భాలు అనేకం చూసాం. పేపర్లకు ప్రకటనలు ఇవ్వకుండా ఆర్థికంగా దెబ్బతీసే ప్రయత్నం జరిగింది.రేవంత్ రెడ్డి సమక్షంలో ఏర్పాటు అయ్యే ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధా కనబరిచి ప్రభుత్వ పథకాలలో జర్నలిస్టులకు ప్రత్యేక కోటా కేటాయించాలని, చిన్న పేపర్లు పెద్ద పేపర్లను వివక్ష చూపకుండా ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ ఇవ్వాలని,జర్నలిస్టుల సంరక్షణ కోసం రక్షణ చట్టాలు ఏర్పాటు చేయాలని, జర్నలిస్టుల పై అక్రమంగా పెట్టిన కేసుల పరిశీలనకు హైకోర్టు జడ్జి బృందంతో విచారణ జరిపించి జర్నలిస్టులు బలి కాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షులు ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి,ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కడకుంట్ల జగదీశ్వర్,జగిత్యాల జిల్లా అధ్యక్షులు కళ్ళెం శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు చింతకుంట సాయికుమార్,మండల అధ్యక్షులు ఇమ్మడి విజయ్,కోశాధికారి గంట్యాల ప్రవీణ్,దుగ్యాల రమపతి రావు, తిరుమల శంకర్, ఎండీ షాకిర్,తదితరులు పాల్గొన్నారు.



## ఇది రోడ్డా - మురికి కుంటన

## చౌటుప్పల్ పట్టణంలోని 14 వ వార్డులో రోడ్డు దుస్థితి

సంస్థాన్ నారాయణపూర్,వార్త మిర్రర్:యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని 14వ వార్డులో జిమ్ సెంటర్ పక్కన ఉన్న రోడ్డు మురికిగుంటలుగా మారిపోయి కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు స్కూలుకు వెళ్లే పిల్లలు మురికిగుంటలు దాటడానికి తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు రోడ్లపైకి మురికి నీరును వదులుతూ మాకేం సంబంధం లేదన్నట్టుగా ఇంటి యజమానులు వ్యవహరిస్తున్నారు అలాగే ఇంటి నిర్మాణ సమయంలో పురపాలక సంఘము నుండి సెట్ బ్యాక్ పర్మిషన్ ఇస్తుంటే దాన్ని తుంగలో తొక్కి రోడ్లపైకి మెట్లు నిర్మాణం చేస్తున్నారు గతంలో గ్రామపంచాయతీ గా ఉన్నప్పుడు ఎలాంటి సెట్ బ్యాక్ పర్మిషన్లు లేకపోవడం వలన ఇష్టా రీతిలో నిర్మాణాలు జరిగేవి కానీ ఇప్పుడు కచ్చితంగా సెట్ బ్యాక్ పర్మిషన్లు ఇస్తున్నప్పటికీ ఎవరు ఆ నిబంధనలు పట్టించుకోకపోవడం ఒకవేళ చూసినా దాని పేరు పై వసూలు చేసుకోని జేబులు నింపుకోవడం తప్ప నిబంధనలు అమలు అయ్యేలా చూడాల్సిన పురపాలక సంఘం కమిషనర్ చోద్యం చూస్తూ ఉన్నారు తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు ఇక రాజకీయ నాయకులు హామీలు ఇవ్వడం తప్ప పనులు అమలు కావడం లేదు కాలనీవాసులు ఎన్నిసార్లు పురపాలక సంఘంలో ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు స్కూలుకు వెళ్లే చిన్న చిన్న పిల్లలు మురికిగుంటలు దాటాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చే వార్డు కౌన్సిలర్ ఎప్పటిలాగే చేపిస్తాను అంటూ ఒక టిప్పర్ మట్టి పోయించి చేతులు దులుపుకున్నాడు నాలుగు రోజులకే మళ్లీ యధావిధిగా మారిపోయింది రోడ్డు ఎత్తు పెరగడం తప్ప మురికిగుంట ఇంకా పెద్దగా మారిపోయింది తప్ప ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది కాలనీవాసులు మళ్లీ అడిగితే చేపిస్తాను అంటూ దాటవేయడమే తప్ప పనులు మాత్రం జరగడం లేదు. కావున వెంటనే మున్సిపల్ కమిషనర్, చైర్మన్ చొరవ తీసుకొని రోడ్లపై మురికి నీరు వదులుతున్న వాళ్లపై చర్యలు తీసుకొని ఆ నీటికి శాశ్వత పరిష్కారం చూపించాలని అలాగే కాలనీలో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.



## విద్యార్థులకు రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 7 రాయికల్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో గోప రాయికల్ మండల శాఖ ఆధ్వర్యంలో 100 మంది విద్యార్థులకు రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గోప అధ్యక్షులు బత్తిని నిరంజన్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి తమ గ్రూపు తెలిసి ఉంటే అత్యవసర సమయంలో రక్తదానం చేసే అవకాశం ఉంటుందని అన్నారు. విద్యార్థులకు రక్త నిర్ధారణ పరీక్షలు చేసే విధానం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీపతి రాఘవులు, గోపజిల్లా ఉపాధ్యక్షులు పొన్నం రమేష్, గోప మండల శాఖ అధ్యక్షులు బత్తిని నిరంజన్, ఉపాధ్యక్షులు కైరం రమణ, ట్రెజరర్ గుగ్గిళ్ళ రాము, సభ్యులు ముసరపు శ్రీధర్, మూసరపు సంతోష్, ఉపాధ్యాయులు రవీందర్, మల్లేశం, గంగజమున, శ్రావణ్, శ్రీలత, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




## ముగిసిన తెలంగాణ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ కరాటే పోటీలు

మిర్యాలగూడ, డిసెంబర్ :- 7 (వార్త మిర్రర్ స్కూల్ గేమ్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి బాల బాలికల కరాటే పోటీలు నల్గొండ పట్టణంలో ని ఇండోర్ క్రీడా ప్రాంగణంలో గత 3 రోజులుగా జరిగాయి. ఈ కరాటే పోటీలలో వివిధ జిల్లాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు. తెలంగాణా రాష్ట్ర స్థాయి 14,17,సంవత్సరాల బాల బాలికల కరాటే పోటీలు నిర్వహించారు.ఈ పోటీల ముగింపు సందర్భంగా జిల్లా విద్యా శాఖ అధికారి బి.భిక్షపతి ముఖ్యఅతిథిగా విచ్చేసి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ పోటీలలో ఎంపిక కాబడిన క్రీడాకారులు ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి కరాటే పోటీలలో 45 మంది క్రీడాకారులు పాల్గొంటారని, అండర్ 14 బాలికల విభాగంలో 11 మంది క్రీడాకారులు బాలుర విభాగంలో 10 మంది క్రీడాకారులు అండర్ 17 బాలికల విభాగంలో 11 మంది బాలుర విభాగంలో 13 మంది క్రీడాకారులు వెయిట్ కేటగిరి ప్రకారము ఒక్కరు ఒక్క విభాగంలోని పాల్గొంటారని జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ జి వాసుదేవరావు తెలియజేశారు.రాష్ట్ర స్థాయి కరాటే పోటీలు విజయవంతం కావడానికి సహకరించిన జిల్లా అధికారులకు,జిల్లా కరాటే అసోసియేషన్ కు,రాష్ట్ర కరాటే పరిశీలకులు,వ్యాయామ ఉపాధ్యాయులకు, ఎస్ జి ఎఫ్ ఐ జిల్లా సిబ్బందికి,కరాటే క్రీడా న్యాయ నిర్ణేతలకు,శిక్షకులకు,మున్సిపల్ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కరాటే అసోసియేషన్ సెక్రెటరీ దాసోజు నరసింహాచార్యులు, స్కూల్ గేమ్ ఫెడరేషన్ మాజీ సెక్రెటరీ కె నర్సిరెడ్డి, అబ్జర్వర్ లావణ్య, వ్యాయామ ఉపాధ్యాయులు వి, రవీందర్, విమల ,నాగరాజు, ధర్మేందర్ రెడ్డి ,కర్ణాకర్ రెడ్డి ,శంభు లింగం తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, డిసెంబర్ 7పట్టణానికి చెందిన అల్లె నారాయణ గురు స్వామి 18 వ సారి మాల సందర్భంగా గురువారం పాలేపు రాము వైదిక నిర్వహణలో వేదం మంత్రోచ్చరణలతో అయ్యప్ప స్వామి మహా పడి పూజ అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప ఆలయ గౌరవ అధ్యక్షులు చిదురాల నారాయణ గురు స్వామి చేతుల మీదుగా అల్లె నారాయణ గురు స్వామికి నారీ కేలము, ధర్మ దండాన్ని అందించారు. ఉదయము గణపతి, సుబ్రహ్మణ్య స్వామికి ప్రత్యేక పూజలు, పంచామృతాలతో స్వామి వార్లకు అభిషేకాలు నిర్వహించి. అనంతరం అయ్యప్ప స్వాముల భజనలతో కాలనీ మారుమ్రోగింది. ఈ పడి పూజలో అయ్యప్ప అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు గండ్ర రాజేందర్ రావు,గురు స్వాములు దగ్గుల నర్సయ్య, నీలకంఠం శ్రీనివాస్ రాజు, ముదుల్కర్ శ్రీనివాస్, ఎక్కల్ దేవి బాలాజీ దామోదర్, బోగ అజయ్,గట్ల ఆనంద్,పిన్నంశెట్టి మధు తదితర స్వాములు పూజలో పాల్గొన్నారు.



## కాంగ్రెస్ 6 గ్యారంటీలు అమలు చేయాలి

## రాయికల్ పట్టణం లో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ప్రెస్ మీట్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 7జీవన్ ఆరు గ్యారంటీ ల పై బాండ్ పేపర్ రాసి దేవుని వద్ద పెట్టడం జరిగింది.కాంగ్రెస్ 6 గ్యారంటీలు అమలు చేయాలి...500 కే సిలిండర్...బస్ లో మహిళల కు ఉచిత ప్రయాణం అమలు చేయాలి...గతంలో ఉమ్మడి రాష్ట్రంలో తహసిల్,నీటి పన్ను వసూలు చేస్తే తెలంగాణ సర్కార్ రైతు బందు ఇచ్చింది...కౌలు రైతులకు 12 వేలురైతులకు 15 వేలు.... వడ్ల పై క్వింటాల్ కి 500 అదనంగా మద్దతు దర ఇస్తానని అన్నారని..జగిత్యాల లో రాహుల్ సభలో జీవన్ అన్ని పంటలకు మద్దతు ధర ఇస్తామని చెప్పారని గుర్తు చేశారు..గతంలో కాంగ్రెస్ పాలనలో కరెంట్ కోతల విషయం అందరికీ తెలుసు...గృహ జ్యోతి పథకం లో భాగంగా ప్రతి ఇంటికి 200 యూనిట్ల లోపు ఉచిత కరెంట్ ఇస్తామని అన్నారు..2004 నుండి 2014 వరకు 10 ఎండ్ల లో అందరికి ఇందిరమ్మ ఇండ్ల ను ఇస్తే బి అర్ ఎస్ కు ఇచ్చే అవకాశం ఉండదని అన్నారు..ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలం,5 లక్షల ఇంటి నిర్మాణానికి మంజూరు చేస్తాం అన్నారు..యువ వికాసం లో బాగంగా 5 లక్షలు, ప్రతి మండలానికి ఇంటర్ నేషనల్ స్కూల్ ఏర్పాటు చేస్తామని అన్నారు..చత్తిస్ ఘడ్ లో కాంగ్రెస్ ను నమ్మక కాంగ్రెస్ పార్టీ ని గోదావరి లో ముంచారు..కళ్యాణ లక్ష్మి 1 లక్ష తో పాటు తులం బంగారం ఇస్తామని జీవన్ రెడ్డి అన్నారని రుజువు కూడా ఉందని,పెళ్లి లు అవుతున్నాయి ఎప్పుడు ఇస్తారో చెప్పాలని అన్నారు...తెలంగాణ ప్రజల కోసం 6 గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ,తెలంగాణ ప్రజలు పథకాలు అమలు కాకుంటే ఊరుకునే పరిస్తితి ఉండదని ప్రజల పక్షాన నిరంతరం కొట్లడతామని అన్నారు...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వర్గానికి శు భాకాంక్షలు అన్నారు...జీవన్ కి ప్రశ్నించే నైతిక హక్కు లేదు, పని చేసి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నా...500 చొప్పున ప్రతి క్వింటాల్ కి బోనస్ ఇవ్వాలని,లేకుంటే నైతిక బాధ్యత వహిస్తూ ప్రజలకు క్షమాపణ చెప్పాలని కోరారు...ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హను మండ్లు,వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి అచ్యుత రావు, ఏఎంసి చైర్మెన్ రాణి సాయికుమార్, పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,మాజీ ఏఎంసి ఛైర్మెన్ ఉదయ శ్రీ, కౌన్సిలర్ లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్టిఎఫ్ కోరుట్ల మండల అధ్యక్షుడిగా గంగుల రణధీర్



కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, డిసెంబర్ 7తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టిఆర్టిఎఫ్) కోరుట్ల మండల శాఖ సర్వసభ్య సమావేశంలో గురువారం టిఆర్టిఎఫ్ మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల పరిశీలకులు భేతి సాయి కృష్ణ, రంగు రమేష్ లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ మండల శాఖ నూతన కార్యవర్గ అధ్యక్షుడిగా గంగుల రణధీర్, ప్రధాన కార్యదర్శిగా యం.లక్ష్మీ కాంతం ఉపాధ్యక్షులుగా జి.భూమేశ్వర్, జి.శ్రీలలిత, అసోసియేట్ అధ్యక్షులుగా ఎం.సత్యనారాయణ, సహాయ కార్యదర్శులుగా డి.రాజేందర్, ఎ.సరళ, యన్.భవాని, తూడూరి సతీష్ గౌడ్, గోరుమంతుల మూర్తి, ఆర్.పవన్ కుమార్, సి.రాజగంగారం, కోరుట్ల రాజ్ కుమార్ లు ఎన్నికయ్యారు.



## కూరెళ్ళలో నిరుపేద కుటుంబానికి చెందిన అంబోజు నర్సమ్మ

## మరణించినందున కుటుంబ సభ్యులకు 5000 ల ఆర్థిక సహాయం

## అందించిన సర్పంచ్ బాషబోయిన ఉప్పలయ్య యాదవ్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 07 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ల గ్రామంలో గురువారం రోజు నిరుపేద కుటుంబానికి చెందిన అంబోజు నరసమ్మ మరణించడం జరిగింది. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆర్థిక సహాయం 5000 రూపాయలు సర్పంచ్ భాష బోయిన ఉప్పలయ్య యాదవ్ ఇవ్వడం జరిగింది.అనంతరం నిరుపేద కుటుంబం అయినా ఘనగాని స్వామి కుటుంబాన్ని కూడా 5000 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కొమ్ము నరేష్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుకల స్వామి గౌడ్, టిఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు కూరెళ్ళ రమేష్ , యువజన విభాగం మండల కార్యదర్శి నిమ్మనగోటి గణేష్, మండల్ నాయకులు మోతే యాదగిరి రెడ్డి, భాష బోయిన యాద మల్లయ్య, మండల సోషల్ మీడియా కో కన్వీనర్ కూరెళ్ళ మచ్చగిరి, విద్యార్థి విభాగం మండల కార్యదర్శి కూరెళ్ళ మణికుమార్, నాయకులు కంబాలపల్లి రాములు, భాష బోయిన శంకరయ్య, నెమ్మాని బిక్షం, ఉప్పల మహేష్, భాష బోయిన యాదగిరి, కన్నెబోయిన శంకరయ్య ,మోతే నందా రెడ్డి, భాష బోయిన రాములు, కూరెళ్ళ నాగయ్య, నిమ్మల లచ్చయ్య, ఉప్పల సాయి, నార్కట్పల్లి మచ్చగిరి, మారబోయిన రామయ్య, పాల్గొన్నారు

# మహేశ్వరంలో తిరుగులేని నాయకురాలుగా సబితమ్మ

మహేశ్వరం వార్త మిర్రర్ డిసెంబర్ 7 : మహేశ్వరం నియోజకవర్గంలో తిరుగులేని నాయకురాలుగా మాజీమంత్రి ప్రస్తుత శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి తన ఉనికిని మరొకసారి చాటుకొని మహేశ్వరం శివగంగ ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అంతేకాకుండా తన రాజకీయ ప్రస్థానంలో ఇది ఐదోసారి శాసనసభ్యురాలుగా మహేశ్వరం నియోజకవర్గంలో హైట్రిక్ సాధించిన ఘనత సబితా ఇంద్రారెడ్డి గారిది.మహేశ్వరం మండలం హెడ్ క్వార్టర్ లో నిర్వహించిన విజయోత్సవ సభకు విచ్చేసిన మాజీ మంత్రికి ప్రస్తుత శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డ కి భారీగా తరలివచ్చి ఘన స్వాగతం పలికిన మహేశ్వరం మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా పాల్గొన్నారు.సబితమ్మ మాట్లాడుతూ మీరు చూపించిన ఆదర అభిమానం ప్రేమ వెలకట్టలేనిదని మీరిచ్చిన గెలుపు మీరిచ్చినటువంటి మెజారిటీని నా గుండెలో చిరస్థాయిగా నిలిచిపోతాయని సబితా ఇంద్రా రెడ్డి పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆంగోత్ రాజు నాయక్,కర్రోళ్ల చంద్రయ్య,నిమ్మగూడెం సుదీర్ గౌడ్,మునగపాటి నవీన్,పోల్కం బాలయ్య,ఎం ఏ సమీర్,హాజీబాబా,మల్లేష్ యాదవ్,కర్నాటి మనోహర్,కడమోని ప్రభాకర్,కూన యాదయ్య,దుడ్డు కృష్ణా,మిద్దిటి బాల్రాజ్పాల్గొన్నారు.





## అత్యవసర పరిస్థితిలో రక్తదానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 7రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన గుర్రం నవ్య కు జగిత్యాల హాస్పిటల్ లో డెలివరి సమయం లో 0 నెగెటివ్ బ్లడ్ అవసరం కాగా నాయకులు సామల్ల వేణు ను సంప్రదించగా బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది. వీరి వెంట వార్డ్ సభ్యులు బాపూరపు లక్ష్మి రాజ%శీ%, గుర్రం సురేష్, సామల్ల నవీన్, మెడపాట్ల జలపతి తదితరులు పాల్గొన్నారు.



## సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ శ్రేణులు

మెట్ పల్లి వార్త మిర్రర్ డిసెంబర్ 07: మెట్టుపల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ కొత్త బస్టాండ్ వద్ద టపాసులు పేలుస్తూ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తల సంబరాలు జరుపుకున్నారు. జెట్టి లింగం,అల్లూరి మహేందర్ రెడ్డి,బర్ల సురేష్ వారు మాట్లాడుతూ 10 సంవత్సరాల కేసీఆర్ అవినీతి పాలనకు చివరి గీతం పాడుతూ ఈరోజు ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడం జరిగింది. ఈరోజు కాంగ్రెస్ పార్టీ అనుముల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సంబరాలు జరుపుకుంటూ బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో న్యాయం జరుగుతుందని రేవంత్ రెడ్డి తో అనుగుణంగా పనిచేస్తాడని కోరుకుంటూ ప్రజలకు మంచి జరగాలని వేడుకుంటూ మెట్ పల్లి లొ సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈరోజు ఇక్కడ రాష్ట్రమంతా కాంగ్రెస్ పార్టీ పవనాలు వేసిన గాని మన కోరుట్ల నియోజకవర్గంలో వారసత్వానికి పెద్దపెట్టవేసిండు అభివృద్ధి లేకుండా గాని ప్రజలను విడగొడుతూ ప్రజలను మాయమాటలు చెబుతూ నేడు ఎమ్మెల్యే కుమారుడు ఎమ్మెల్యేగా గెలిచిండు వారు ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తారు. వారు చెప్పిన హామీలు నెరవేర్చాలని లేకుంటే ప్రజలు తిరస్కరిస్తారని ఏ అవసరం ఉన్న ప్రజలకు ఏదన్న కాంగ్రెస్ పార్టీ నాయకుల వద్దకు వచ్చే వారికి తగిన న్యాయం చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీలు అందులో ఇంటిలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సోనియా గాంధీ తెలంగాణ తల్లి ఏదైతే ప్రజల ఆరు గ్యారెంటీలు ఇచ్చారు. వాటి నమ్మి బడుగు బలహీనవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి పట్టం కట్టారు. వాటిని అమలుపరిచే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రయత్నం చేస్తుందని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి మాజీ సర్పంచ్ పుదారి నర్సాగౌడ్,కౌన్సిలర్ యమ రాజయ్య ,మాజీ ఎంపీపీ పాలెపు నిలా,కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్,అల్లూరి సురేందర్ రెడ్డి,బార్ల వంశీ,దాసరి నరేష్,సంతోష్ రెడీ, మహెందర్,మహిళా నాయకురాలు హరిత,నల్ల రాజశేఖర్,రమేష్,వెంకటేష్ సురేష్,కంబ సురేష్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు..



## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 7పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో వివిధ మండల ప్రజాప్రతినిధులు, యువనాయకులు తదితరులు పాల్గొన్నారు



## సీఎం ప్రమాణ స్వీకారానికి బయలుదేరిన శంకర్‌పల్లి కాంగ్రెస్ నాయకులు

శంకర్‌పల్లి: డిసెంబర్ 07: ( వార్త మిర్రర్ న్యూస్ ): శంకర్‌పల్లి మండల మరియు మున్సిపల్ నుండి గురువారం సీఎం రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారానికి కాంగ్రెస్ నాయకులు చేవెళ్ల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి భీమ్ భరత్ ఆధ్వర్యంలో బయలుదేరారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉదయ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సభకు హాజరయ్యారని తెలిపారు. సభకు వెళ్ళిన వారిలో మండల పార్టీ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, నాయకులు వై ప్రకాష్, బల్వంత్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, మోహన్ రెడ్డి, దేవుల నాయక్, నసిరుద్దీన్, మహమ్మద్ హుస్సేన్, శంకర్, ప్రశాంత్ కుమార్, ప్రవీణ్ కుమార్ ఉన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 07 :ఏనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రేవంత్ రెడ్డిని సెక్రటరియేట్ లో కలసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలపడం జరుగింది.



## ఎమ్మెల్యే యాదయ్యకు శుభాకాంక్షలు తెలిపిన శంకర్‌పల్లి గౌడ సంఘం సభ్యులు

శంకర్‌పల్లి: డిసెంబర్ 07: (వార్త మిర్రర్ న్యూస్ ): చేవెళ్ల ఎమ్మెల్యేగా మూడోసారి గెలుపొందిన కాలే యాదయ్యను గురువారం శంకర్‌పల్లి గౌడ సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. చించల్ పేట్ లోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యేకు బొకే ఇచ్చి, శాలువాతో సంఘం సభ్యులు సన్మానించి, అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ప్రెసిడెంట్ సత్యనారాయణ గౌడ్, జొన్నాడ రాములు గౌడ్, జొన్నాడ జగన్ గౌడ్, రాఘవేందర్ గౌడ్, గంగాధర్ గౌడ్, వెంకటేష్ గౌడ్, రాములు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, పాండుగౌడ్, మల్లేష్ గౌడ్, కృష్ణ గౌడ్, రాజు గౌడ్ ఉన్నారు.

## రాయికల్ మండలంలో నేడు విద్యుత్ సరపర లో అంతరాయం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 7రాయికల్ పట్టణం మండ లం పరిధిలోని గ్రామాలకు తేది 08-12-23 శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు జగిత్యాల రూరల్ ఏడిఈ హరీష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మతులు 33 కెవి లైన్ మెయింటెనెన్స్ దృష్టా ఉదయం 10 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడునని తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## రేవంత్ రెడ్డి గెలుపుపై హర్షం



నల్లగొండ వార్త మిర్రర్:కాంగ్రెస్ పార్టీని ముందుండి నడిపించిన పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం పట్ల సీనియర్ అడ్వకేట్,తెలంగాణ రాష్ట్ర పూసల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గుండ్లపల్లి సత్యనారయణ వర్షం వ్యక్తం చేశారు. కార్యకర్త స్థాయి నుండి అంచెలంచలుగా ముఖ్యమంత్రి స్థాయికి ఎదగడం అభినందనీయమని ప్రమాణ స్వీకారం చేసిన రోజే ప్రగతి భవన్ పేరును జ్యోతిరావు పూలే ప్రజాభవన్ గా పేరు మార్చడం, మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాల అమలు ఫైలుపై మొదటి సంతకం చేయడం అభినందించదగ్గ విషయమన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు.అలాగే తెలంగాణ రాష్ట్రంలోని సంచార జాతి కులాలని ఆదుకోవాలని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం సంచార జాతులని ఎంబీసీ గ్రూపులో చేర్చి అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నట్టు తెలిపారు.



## రాయికల్ లో సత్య ఆస్పత్రి ని ప్రారంభించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 7రాయికల్ పట్టణం లో సత్య హాస్పిటల్ జనరల్,ఎమర్జెన్సీ మరియు పిల్లల హాస్పిటల్ ను ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ .మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు,వైస్ చైర్మన్ గంద్ర రమాదేవి, ఏ ఎం సి ఛైర్మెన్ రాణి సాయికుమార్,పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి ,మండల పార్టీ అధ్యక్షులు కోల శ్రీనివాస్,కౌన్సిలర్ లు,కో ఆప్షన్ సభ్యులు,సర్పంచ్ లు, నాయకులు, పాల్గొన్నారు.



## తొలిదశ మరియు మలిదశ ఉద్యమకారుడు దూసరి వీరయ్య గౌడ్ మృతి చెందగా నివాళులు అర్పించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 07 : యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం జలాల్ పూర్ గ్రామానికి చెందిన తెలంగాణ తొలిదశ ఉద్యమకారుడు మరియు మలిదశ ఉద్యమకారుడు బీఆర్ఎస్ నాయకులు దూసరి వీరయ్య గౌడ్ గుండెపోటుతో మరణించడం చాలా బాధాకరం. వారి ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుతూ నివాళులు అర్పించిన బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రా రెడ్డి.



## మృతుడు దూసరి వీరయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 07 : యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం జలాల్పూర్ గ్రామానికి చెందిన దూసరి వీరేయ గుండెపోటుతో మరణించారు. టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ మృతుని కుటుంబాన్ని పరామర్శించారు.



## నాగినేనిపల్లి ఎంపీటీసీ ఫకీరు రాజేందర్ రెడ్డి కోడలి వివాహానికి హాజరైన జడ్పీ చైర్మన్ ఎల్మినేటీ సందీప్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 07 : ఘట్కేసర్ మండలం కీసర కెబిఆర్ కన్వెన్షన్స్ లో బొమ్మలరామారం మండలం నాగినేనిపల్లి ఎంపీటీసీ ఫకీరు రాజేందర్ రెడ్డి కోడలి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి.

## మాజీమంత్రి కీ''శే''ఉప్పు నూతల పురుషోత్తం రెడ్డి జయంతి



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 07 : యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడురు మండలం అడ్డగూడురు గ్రామ ముద్దుబిడ్డ, మాజీ మంత్రివర్యులు, పూర్వ రామన్నపేట నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు,కీ''శే'' ఉప్పునూతల పురుషోత్తమ రెడ్డి (జన్మదిన%శీ% )జయంతి సందర్భంగా, వారికి ఘనంగా నివాళి అర్పిస్తూ........ ఇవే నా.. నమః సుమాంజలులు అంటున్న చిన్ననాటి మిత్రుడు పూలపేల్లి నర్సిరెడ్డి, ఆత్మకూరు(ఎం)మండల పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, జడ్పీటీసీ కోడిత్యాల నరెందర్ గుప్తా, తిమ్మాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు గొద్దటి ఎల్లయ్య, సీనియర్ నాయకులు తుమ్మల నర్సిరెడ్డి,తుమ్మల సుదర్శన్ రెడ్డి,కోస్న కిష్టయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.



## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 07 : ఎర్రబెల్లి వ్యవసాయ క్షేత్రం లో మర్యాదపూర్వకంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని కలిసిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్.

## రేవంత్ రెడ్డి హయాంలో జర్నలిస్టుల కల నెరవేరేనా అంటున్న మచ్చ రమేష్



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 07 : పదేళ్లుగా ఇళ్ల స్థలాల కోసం ఆశగా ఎదురుచూస్తున్న జర్నలిస్టులు...స్వరాష్ట్రంలో నెరవేరని జర్నలిస్టుల కల.స్వరాష్ట్రంలో స్వప్నం నెరవేరక బంగారు తెలంగాణలో భవిత్యం కానరాక ఇళ్ల స్థలాల కోసం పదేళ్లుగా కళ్ళు కాయలు చేసుకుని ఎదురుచూస్తున్న జర్నలిస్టుల కల రేవంత్ రెడ్డి హయాంలో నెరవేరుతుందా..? తెలంగాణ ఉద్యమానికి ఊపిరి లూధినా జర్నలిస్టులను గత పాలకులు నిర్లక్ష్యం చేసిన నేపథ్యంలో ఇప్పుడైనా తమ కల నెరవేరుతుందా అని తెలంగాణ గడ్డపై కొత్తగా కొలువు తీరబోతున్న కాంగ్రెస్ సర్కార్ పై జర్నలిస్టులు ఆశగా ఎదురుచూస్తున్నారు జర్నలిస్టులు.... ప్రజాస్వామ్య వ్యవస్థకు మూల స్తంభమైన జర్నలిస్టుల బతుకులు స్వరాష్ట్రంలో పూర్తిగా నిర్వీర్య అయ్యాయని చెప్పాలి. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జర్నలిస్టులు అంటే ఒక గౌరవం, ఒక విలువ బాగుండేది. జర్నలిస్టుల అభిప్రాయాలను గౌరవిస్తూనే వారు వార్తల రూపంలో వేలెత్తి చూపే అంశాలను పరిగణలోనికి తీసుకునేవారు గత పాలకులు. జర్నలిస్టులు నోరు తెరిచి ఇది మా సమస్య అని చెప్పుకోవలసిన పరిస్థితి ఉండేది కాదు. ఒకవేళ నోరు తెరిచి అడిగితే ఆలస్యంగానే సరే వారి సమస్యలను పరిష్కరించే వారు గత పాలకులు. కానీ స్వరాష్ట్రంలో జర్నలిస్టుల బతుకులు పూర్తిగా మారిపోయాయి ఎంతగా మారిపోయాయి అంటే పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్టు అయింది. తెలంగాణ ఉద్యమం ఉ వ్వెత్తున సాగుతున్న సమయంలో ఉద్యమానికి ఊపిరి లూధియారు తెలంగాణ జర్నలిస్టులు ..గల్లీలో మొదలైన ఉద్యమాన్ని ఢిల్లీ దాకా దాటించింది జర్నలిస్టులే. తెలంగాణ ఉద్యమానికి ప్రపంచానికి చాటడంతో పాటు ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ స్వప్నాని సహకారం చేసేలా చేశారు జర్నలిస్టులు. అయితే ఇందుకు కారణం లేకపోలేదు. ఉమ్మడి రాష్ట్రంలో ఆశించిన స్థాయిలో సాయం జరగడం లేదు. కనీసం సొంత రాష్ట్రం ఉంటే మన సమస్యలు తొందరగా పరిష్కారం అవుతాయని ఆశించారు తెలంగాణ జర్నలిస్టులు.. ఈ కారణంగానే జర్నలిస్టులు తెలంగాణ ఉద్యమానికి అండగా నిలిచారు... ఉద్యమానికి ఊపిరి లోది ప్రపంచానికి చాటారు...ఫలితంగా 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తూ తీసుకున్న నిర్ణయం పట్ల కోట్లాదిమంది తెలంగాణ ప్రజానీకంతో పాటు జర్నలిస్టులు ఎంతో సంబరపడ్డారు. కానీ అనుభవం అయితే తప్ప అన్నట్లుగా స్వరాష్ట్రం ఏర్పాటు అయ్యాక జర్నలిస్టులకు తత్వం బోధ పడలేదు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత పాలకులు అవలంబించిన నియంత్రత్వ పోవడలతో జర్నలిస్టుల బతుకులు పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్టు అయింది. తూతు మంత్రముగా ప్రభుత్వ మంజూరు చేసిన హెల్త్ కార్డులు పనిచేయక... ఇళ్ల స్థలాల సమస్య నెరవేరక ఆర్థిక సమస్యలతో అర్ధాకరితో తణుకు చాలించిన జర్నలిస్టులు కోకొల్లలు.. కరోనా వేల ప్రాణాలకు తెగించి విధులు నిర్వర్తించిన జర్నలిస్టులు.. ప్రపంచవ్యాప్తంగా కరోనా కల్లోలం సృష్టిస్తున్న వేళ వైద్యులు, పోలీసులతో సమానంగా జర్నలిస్టులు ప్రాణాలకు తెగించి వీధులు నిర్వహించారు. ఫలితం.. తెలంగాణలో కరోనా కాటుకు గురై వైద్యం చేయించుకునేందుకు సరైన ఆర్థిక స్థోమత లేక అసువులు బారిన జర్నలిస్టులు ఎందరో ఉన్నారు. కానీ కరోనా కాటుకు బలైపోయిన ఏ ఒక్క జర్నలిస్ట కుటుంబాలను బంగారు తెలంగాణ పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదు. ఇదిలా ఉండగా ఉమ్మడి రాష్ట్రం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే సంప్రదాయం ఉండేది. కానీ స్వరాష్ట్రం ఏర్పాటు అయ్యాక జర్నలిస్టుల ఆశలపై నీళ్లు చల్లారు పాలకులు. దీనితో గడిచిన 10 సంవత్సరాలుగా ఇళ్ళ స్థలాలతోపాటు, హెల్త్ కార్డుల సమస్య పరిష్కారం కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. ఈ తరుణంలో మార్పుకు సంకేతంగా తెలంగాణ ప్రజల బంగారు తెలంగాణ పాలకులకు బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టారు. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి సారథ్యంలో ఏర్పాటు కాబోతున్న కాంగ్రెస్ సర్కార్ పై తెలంగాణ జర్నలిస్టులు గంపెడు ఆశలు పెట్టుకున్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టాక జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తారని అందరూ ఆశాభావంతో ఉన్నారు. సో... ఇప్పటికైనా తెలంగాణ జర్నలిస్టుల స్వప్నం సాకారం అవుతుందో లేదో వేచి చూడాల్సిందే.

# రాష్ట్ర బీజేపీకి కొత్త అధ్యక్షుడు?

**లోక్‌సభ ఎన్నికల దాకా కొనసాగేందుకు కిషన్‌రెడ్డి విముఖత?**

**అసెంబ్లీ ఎన్నికల వరకే ఉంటానని ముందే స్పష్టీకరణ**

**ఫలితాలు నిరాశ పరచడం కూడా కారణం!**

**సొంత నియోజకవర్గాన్ని చక్కదిద్దుకోవాలనే ఆలోచన**

**మళ్లీ బండి సంజయ్ లేదా ఈటల లేదా అర్వింద్!**



హైదరాబాద్: రాష్ట్ర బీజేపీకి త్వరలోనే కొత్త సారథి రాబోతున్నారా? ఈ ప్రశ్నకు పార్టీవర్గాల నుంచి అవుననే సమాధానమే వస్తోంది. ప్రస్తుత అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి, గతంలో బండి సంజయ్ స్థానంలో నియమితులైనప్పుడే..అసెంబ్లీ ఎన్నికలు ముగిసేదాకే ఈ బాధ్యతలు నిర్వహిస్తానని జాతీయ నాయకత్వానికి స్పష్టం చేసినట్టు సమాచారం. అందుకు జాతీయ నాయకత్వం కూడా సానుకూలంగా స్పందించిందని చెబుతున్నారు. కాగా నాయకత్వం ఒత్తిడి మేరకు అప్పట్లో అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన కిషన్‌రెడ్డి, ఇటీవలి ఎన్నికల ఫలితాల దృష్ట్యా కూడా..లోక్‌సభ ఎన్నికల దాకా కొనసాగేందుకు సుముఖంగా లేరని అంటున్నారు. ప్రస్తుతం ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన మధ్యప్రదేశ్, రాజస్తాన్, ఛత్తీస్‌గఢ్‌లకు సీఎంల నియామకం కసరత్తులో బీజేపీ అగ్రనాయకత్వం తలమునకలై ఉంది. దీంతోపాటు పార్లమెంట్ సమావేశాలు కూడా జరుగుతున్నందున తెలంగాణలో బీజేపీ సాధించిన ఫలితాలు, ఇతర పరిణామాలపై జాతీయ నాయకత్వం పెద్దగా దృష్టి సారించలేదని చెబుతున్నారు. అయితే ఆ మూడు రాష్ట్రాలకు సీఎంల ఎంపికపై స్పష్టత వచ్చి, వారు ప్రమాణస్వీకారం చేసే లోగానే రాష్ట్ర అధ్యక్ష పదవికి రాజీనామా చేసే యోచనలో కిషన్‌రెడ్డి ఉన్నట్టు పార్టీలో జోరుగా ప్రచారం జరుగుతోంది. తొలుత రాజీనామా సమర్పించాలని, ఆ తర్వాత నాయకత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందనే దానితో నిమిత్తం లేకుండా ముందుకు సాగాలని ఆయన భావిస్తున్నట్టు చెబుతున్నారు.

### భిన్న వాదనలు

జాతీయ పార్టీకి లోక్‌సభ ఎన్నికలు కీలకం కావడంతో పాటు ఈ ఎన్నికల్లో తెలంగాణ నుంచి గతంలో గెల్చిన నాలుగు సీట్ల కంటే అధిక స్థానాలు గెలవాలనే లక్ష్యం పెట్టుకోవడంతో ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్ర నాయకత్వ మార్పు సాధ్యం కాకపోవచ్చుననే అభిప్రాయం ఒకవైపు వినిపిస్తోంది. లోక్‌సభ ఎన్నికలు ముగిసేదాకా కిషన్‌రెడ్డిని కొనసాగించే అవకాశాలున్నాయని కొందరు నేతలు చెబుతున్నారు. అయితే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఓటమి, కేవలం 8 సీట్లకే పరిమితం కావడంపై సామాజిక మాధ్యమాల్లో తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తాయి. ఇది పార్టీ ముఖ్య నేతలను ఆవేదనకు గురి చేసినట్లు చెబుతున్నారు. మరోవైపు తన సికింద్రాబాద్ లోక్‌సభ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఒక్కటి కూడా బీజేపీ గెలవకపోవడంతో ముందుగా తన నియోజకవర్గంలో పరిస్థితిని చక్కదిద్దుకోవాలనే ఆలోచనతో కిషన్‌రెడ్డి ఉన్నట్టుగా చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగేందుకు ఆయన ఒప్పుకోక పోవచ్చునని మరికొందరు అభిప్రాయ పడుతున్నారు.

# దక్షిణాదిలో ఎలా?

**వచ్చే లోక్‌సభ ఎన్నికల నాటికి**

**పరిస్థితిని చక్కదిద్దడంపై బీజేపీ దృష్టి**

**వరుసగా కర్ణాటక,**

**తెలంగాణలో పార్టీ ఓటమితో డీలా**



హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు దక్షిణాదిలో విస్తరించాలన్న బీజేపీ ఆశలపై నీళ్లు చల్లాయి. ఇటీవల ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు జరగ్గా, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన రాజస్తాన్, ఛత్తీస్‌గఢ్‌లను బీజేపీ కైవసం చేసుకోగా, మధ్యప్రదేశ్‌లో ప్రజావ్యతిరేకతను అధిగమించి మళ్లీ అధికారంలోకి రాగలిగింది. ఈ ఏడాది మొదట్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కర్ణాటకలో బీజేపీ అధికారాన్ని కోల్పోయిన విషయం తెలిసిందే. అయితే తెలంగాణలో బీజేపీకి ఆదరణ పెరగడంతో అధికారంలోకి వస్తామని లేదా అధిక సంఖ్యలో సీట్లు సాధించి కింగ్‌మేకర్ లేదా ప్రభుత్వ ఏర్పాటులో కీలకపాత్ర పోషిస్తామని బీజేపీ నాయకత్వం అంచనా వేసింది. కానీ ఫలితాల్లో డబుల్ డిజిట్ కూడా దాటలేకపోయింది. తాజాగా చోటుచేసుకున్న పరిణామాలతో దేశవ్యాప్తంగా మరీ ముఖ్యంగా ప్రతిపక్షంలో ఉన్న రాష్ట్రాల్లోనూ నిలిచి ఉత్తరాది, ఇతర ప్రాంతాల్లో మరింత బలోపేతమవుతున్న బీజేపీ దక్షిణాదిలో మాత్రం ఎందుకు విస్తరించలేకపోతు న్నది? అందుకు దారితీస్తున్న, ప్రభావం చూపు తున్న అంశాలేమిటి అన్న దానిపై జాతీయనాయకత్వం దృష్టి పెట్టినట్టు పార్టీవర్గాల సమాచారం.

### వరుస ఓటములతో..

కర్ణాటకలో బీజేపీ అధికారాన్ని కోల్పోగా, తెలంగాణలో ఓటమితో బీజేపీ శ్రేణులు నిరాశలో ఉన్నాయి. డీలా పడిన పార్టీ వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఈ రెండింటితో సహా ఇతర దక్షిణాది రాష్ట్రాల్లో సత్తా చాటకపోతే భవిష్యత్‌లో రాజకీయంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందనే అభిప్రా యం పార్టీలో వ్యక్తమవుతోంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ నాలుగు సీట్లు గెలవ గా, వచ్చే ఎన్నికల్లో కనీసం 8 నుంచి 9 లోక్‌సభ స్థానాల్లో విజయం సాధిస్తేనే అసెంబ్లీ ఎన్నికల్లో ఓ టమిని అధిగమించినట్టు అవుతుందనే చర్చ అంతర్గతంగా ముఖ్యనేతల్లో సాగుతున్నట్టు పార్టీవర్గాల సమాచారం. ఈ నేపథ్యంలోనే లోక్‌సభ ఎన్నికల కల్లా దక్షిణాదిలో మరీ ముఖ్యంగా కర్ణాటక, తెలంగాణల్లో పార్టీ పరిస్థితిని చక్కదిద్దడంపై జాతీయ, రాష్ట్ర నాయకత్వాలు దృష్టి పెట్టినట్టు తెలిసింది.

### ఇక్కడ స్పెషల్ ఫోకస్

ఉత్తరాదిలో బలంగా ఉన్నా దక్షిణాదిలో ఇంకా పూర్తిస్థాయిలో పట్టు దొరక్కపోవడానికి కారణాలపై బీజేపీ ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగానే దక్షిణాదికి సంబంధించి ప్రత్యేక ఎ జెండాకు తుది రూపం ఇస్తున్నట్టు సమాచారం. దక్షిణాదిని ఆనుకొని పొరుగున రాష్ట్రాలు కలుపుకుని మొత్తం 11 రాష్ట్రాల్లో 181 ఎంపీ సీట్లు ఉన్నాయి. గత ఎన్నికల్లో వాటిలో 53 స్థానాల్లో బీజేపీ గెలుపొందింది. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఆ సంఖ్యను దాటి ఎక్కువ మొత్తంలో సీట్లు గెలిచే దిశగా కచ్చితమైన వ్యూహాలు, కార్యాచరణ ప్రణాళికతో బీజేపీ ముందుకెళ్లనుంది. వివిధ రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని రాష్ట్రపార్టీలకు జాతీయ నాయకత్వం దిశానిర్దేశం చేసినట్టు సమాచారం.



# కేడర్‌కు భరోసా!

**పార్టీ ఎమ్మెల్యేలు, నేతలకు బీఆర్ఎస్ ఆదేశం**

**నిరంతరం ప్రజల్లో ఉండాలన్న అధినేత కేసీఆర్**

**కార్యకర్తల్లో ధైర్యం నింపాలని కేటీఆర్ విజ్ఞప్తి**

**సోషల్ మీడియా వింగ్, వార్ రూమ్ బలోపేతానికి నిర్ణయం**

హైదరాబాద్: తాజా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో అధికార పీఠానికి దూరమైన భారత్ రాష్ట్ర సమితి భవిష్యత్ కార్యాచరణపై దృష్టి సారించింది. ఎన్నికల ఫలితాలను వివిధ కోణాల్లో విశ్లేషిస్తూనే మరో నాలుగు నెలల్లో జరగనున్న లోక్‌సభ ఎన్నికల దిశగా పార్టీ యంత్రాంగాన్ని సమాయత్తం చేయడంపై పార్టీ అధినేత, మాజీ సీఎం కె.చంద్రశేఖర్‌రావు దృష్టి సారించారు. పార్టీ తరఫున గెలుపొందిన నూతన ఎమ్మెల్యేలతో పాటు ఓడిన అభ్యర్థులు, ఇతర ముఖ్య నేతలు కేసీఆర్‌ను కలిసేందుకు ఎర్రవల్లిలోని ఆయన ఫామ్‌హౌస్‌కు బారులు తీరుతున్నారు. ప్రజా జీవితంలో గెలుపోటములు సహజమని తనను కలిసిన నేతలకు సర్ది చెబుతూనే నిరంతరం ప్రజల్లో ఉండేందుకు సన్నద్ధం కావాలని సూచిస్తున్నారు. గెలుపోటములతో సంబంధం లేకుండా కేడర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలపడంతో పాటు వారిలో ధైర్యం నింపాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు తాజాగా నేతలకు విజ్ఞప్తి చేశారు. దీంతో ఎమ్మెల్యేలతో పాటు ఓటమి పాలైన నేతలు మండలాల వారీగా పార్టీ కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. లోక్‌సభ ఎన్నికలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కొనేందుకు సన్నద్ధం కావాలని, తాము అండగా ఉంటామంటూ కేడర్‌లో స్ఫూర్తి నింపే ప్రయత్నం ప్రారంభించారు.

### క్షేత్ర స్థాయి కార్యకలాపాలపై దృష్టి

పార్టీకి 60 లక్షల మంది పటిష్టమైన పార్టీ యంత్రాంగం ఉన్నా అసెంబ్లీ ఎన్నికల్లో ఆశించిన ఫలితం దక్కకపోవడంపై బీఆర్ఎస్ లోతుగా విశ్లేషణ జరుపుతోంది. అసెంబ్లీ సెగ్మెంట్లు, మండలాలు, బూత్ ల వారీగా పార్టీ అభ్యర్థులకు పోలైన ఓట్లు, ప్రభావితం చేసిన అంశాలను పోస్ట్‌మార్టం చేస్తోంది. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో కూడిన ఎన్నికల మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో పార్టీ యంత్రాంగం విఫలమైనట్లు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చింది. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల వల్ల కూడా నష్టం జరిగినట్లు అంచనా వేసింది. ఎమ్మెల్యేలు కేంద్రంగా పార్టీ కార్యకలాపా లు నిర్వహించడం, ద్వితీయ శ్రేణి యంత్రాంగంపై పార్టీ నియంత్రణ, పర్యవేక్షణ లేకపోవడం కూడా ఓటమికి కారణమైందనే నివేదికలు అందాయి. ఈ నేపథ్యంలో భవిష్యత్ కార్యాచరణలో భాగంగా క్షేత్రస్థాయి కార్యక్రమాలపైనే పూర్తిగా దృష్టి కేంద్రీకరించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది.

### పార్టీ జిల్లా కార్యాలయాల్లో కార్యకర్తలకు శిక్షణ

తెలంగాణ భవన్ పేరిట అన్ని జిల్లా కేంద్రాల్లోనూ పార్టీ కార్యాలయాలు నిర్మించినా నేటికీ పూర్తి స్థాయిలో వినియోగంలోకి రాలేదు. వీటిని పూర్తి స్థాయిలో వినియోగంలోకి తెచ్చేలా కార్యకర్తలకు నిరంతరం శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయా లని పార్టీ నిర్ణయించింది. కొత్త తరానికి తెలంగాణ ఉద్యమం, బీఆర్ఎస్ పాత్ర, పదేళ్ల పాలనలో సాధించిన అభివృద్ధి తదితరాలను వివరించేలా కార్యక్రమాలకు రూపకల్పన చేయాలని కేసీఆర్ భావిస్తున్నారు. సోషల్ మీడియా విభాగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు క్షేత్ర స్థాయిలో కేడర్‌కు సోషల్ మీడియా ద్వారా చేయాల్సిన ప్రచా రంపై శిక్షణ ఇవ్వనున్నారు. ప్రభుత్వ పనితీరును నిశితంగా పరిశీలిస్తూ లోపాలపై ఎప్పటికప్పుడు ప్రతిస్పందించేందుకు వీలుగా 'వార్‌రూమ్'ను బలోపేతం చేయాలని నిర్ణయించారు. ఇకపై కేటీఆర్ ప్రతిరోజూ నిర్దేశిత సమయంలో తెలంగాణ భవన్‌లో నాయకులు, కేడర్‌కు అందుబాటులో ఉండేలా కార్యాచరణ సిద్ధమవుతోంది. కాగా ఈ నెల 9న పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగే అవకాశముందని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

### ప్రజల హక్కుల కోసం కొట్లాడుతాం: కేటీఆర్

సిరిసిల్ల: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన పార్టీగా బీఆర్ఎస్ ప్రజల గొంతుకై పనిచేస్తుందని, ప్రజల హక్కుల కోసం కొట్లాడుతుందని కేటీఆర్ చెప్పారు. బుధవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చిత్రపటానికి ఆయన నివాళులర్పించారు. అనంతరం పార్టీ శ్రేణులతో సమావేశమయ్యారు. ఎన్నికల ఫలితాలతో పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరాశ పడొద్దని అన్నారు. రాజకీయాల్లో గెలుపోటములు సాధారణమని చెప్పారు. అయితే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటువేసిన వాళ్లు సైతం ఫోన్లు చేసి, వీడియో మెసేజ్‌లు పెట్టి.. కేసీఆర్ సీఎం కాలేదా? అని బాధపడుతున్నారని తెలిపారు.



# యువ సామర్థ్యానికి అవకాశం

**బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత**

**సింగరేణి ఎన్నికలపై**

**కవితతో టీబీజీకేఎస్ నేతల భేటీ**

హైదరాబాద్: సింగరేణి సంస్థలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించామని, అదే స్ఫూర్తితో నాయకత్వంలోనూ యువతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని తెలంగాణ బొగ్గు గని కా ర్మి క సంఘం (టీబీజీకేఎస్) గౌరవాధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల నేపథ్యంలో టీబీజీకేఎస్ అధ్యక్షుడు బి.వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య బుధవారం హైదరాబాద్‌లో కవితను కలిసి సింగరేణి ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, సన్నద్ధతపై చర్చించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. తమ యూనియన్‌లో యువతకు 66 శాతం వరకు నాయకత్వ బాధ్యతల్లో అవకాశాలు కల్పిస్తామన్నారు. 1998లో ఆగిపోయిన కారుణ్య నియామకాలను 2018లో కేసీఆర్ తిరిగి పునరుద్ధరించి వేలాది మందిని నియమించారన్నారు. జాతీయ సంఘాల కారణంగా కారుణ్య నియామకాలకు గండి పడిందని, కోల్ ఇండియా సంస్థలో సైతం లేని విధంగా కారుణ్య నియామకాల ద్వారా సింగరేణిలో మహిళలకు ఉద్యోగావకాశాలు కల్పించిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందని చెప్పారు. సింగరేణిని కాపాడుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. సింగరేణిని కష్టాల నుంచి కాపాడిన బీఆర్ఎస్ అనుబంధ సంఘం టీబీజీకేఎస్‌ను ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ దాదాపు 20 వేల డిపెండెంట్ ఉద్యోగాలు ఇచ్చి యువతకు ఉపాధి కల్పించారని, ఎప్పుడూ లేని విధంగా సింగరేణి సంస్థ నికర లాభాల్లో కార్మికులకు భారీ మొత్తంలో వాటాలను పంచారని వివరించారు. ఉద్యోగుల పదవీ విరమణ వయసును 60 నుంచి 61కి పెంచామని, తెలంగాణ ఉద్యమ సమయంలో 35 రోజుల పాటు సాగిన సకల జనుల సమ్మెలో పాల్గొన్న వారికి రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ పూర్తి జీతం ఇచ్చారని గుర్తు చేశారు. కార్మికుల తల్లిదండ్రులకు కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్య సౌకర్యం కల్పించారని, క్వార్టర్స్‌లో నివసించే వారు బేసిక్‌లో 1% సంస్థకు చెల్లించాలన్న నిబంధనను కేసీఆర్ రద్దు చేశారని, డిపెండెంట్ ఉద్యోగం వద్దనుకుంటే ఆ కుటుంబానికి రూ. 25 లక్షలు చెల్లించాలన్న నిర్ణయం తీసుకున్నారని కవిత పేర్కొన్నారు.



# చర్మమా.. క్షేమమా!

చలికాలం చర్మానికి గడ్డుకాలమే. వాతావరణంలో తేమశాతం తగ్గిపోవడంతో రకరకాల సమస్యలు వస్తాయి. అయితే, కొన్ని అపోహల వల్ల చాలామంది చర్మ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తారు. వాటిని దూరం చేసుకుంటే చలికాలాన్ని గట్టెక్కినట్టే.

**ఈ కాలంలో సన్‌స్క్రీన్ లోషన్ అవసరం లేదు.**

పొరపాటు! అతినీలలోహిత కిరణాలు ఏడాది పొడవునా మన చర్మం మీద ప్రభావం చూపిస్తాయి. ఈ సీజన్‌లో ఆ తీవ్రత మరింత ఎక్కువ. కాబట్టి సున్నితమైన చర్మం ఉన్నవారు, బయటికి వెళ్లే టప్పుడు సన్‌స్క్రీన్ లోషన్ రాసుకోవడం తప్పనిసరి!

**మన చర్మానికి వేడి నీటి స్నానం ఎంతో మేలు చేస్తుంది.**

తప్పు! వేడివేడి నీళ్లు చర్మం మీదున్న ఆ కాస్త తేమనూ హరిస్తాయి. కాబట్టి చలి కాలంలో, మరీ ముఖ్యంగా పొడిబారిపోయే చర్మం ఉన్నవారు గోరువెచ్చని నీటితో స్నానం చేస్తే మంచిది. ఆపై మాయిశ్చరైజర్ రాయడం వల్ల తేమ నిలిచి ఉంటుంది.

**తగినన్ని నీళ్లు తాగితే చర్మం పొడిబారదు.**

కాదు! శీతకాలంలో దాహం వేయక పోయినా, తగినన్ని నీళ్లు తాగడం మంచిదే. కానీ నేరుగా చర్మాన్ని తాకే పొడిగాలులు, హీటర్ల నుంచి వచ్చే వేడి.. చర్మాన్ని పొడిబారుస్తాయి. ఈ సమయంలో మంచి మాయిశ్చరైజర్ చాలా అవసరం.

**పెట్రోలియం జెల్లీని మించిన మాయిశ్చరైజర్ లేదు.**

ప్చ్! చవకగా, తేలికగా దొరికే పెట్రోలియం జెల్లీ వల్ల ఉపయోగం లేకపోలేదు. అది చర్మంలోని తేమ ఆవిరై పోకుండా అడ్డుకుంటుంది. అంతకుమించి చర్మం ఆరోగ్యంగా, కాంతివంతంగా ఉండేందుకు.. అదనంగా తేమ దక్కేందుకు షియా బటర్ లాంటి పదార్థాలతో కూడిన మాయిశ్చరైజర్ వాడాలి.

**పెదాలు పగిలినప్పుడే లిప్ బామ్ వాడాలి.**

లేదు! చలి ఎక్కువగా ఉన్న సమయం నుంచే లిప్ బామ్ రాయడం మొదలుపెడితే, పెదాలు పగిలేంత సమస్య రానేరాదు. అప్పుడే అధరాలు.. పొడిగాలులను తట్టుకుని మృదువుగా, కాంతివంతంగా ఉంటాయి.

# అరబిక్ కాంతులు

ఇంటీరియర్ డిజైనింగ్ కొత్తపుంతలు తొక్కుతున్నది. రాజస్థానీ, ఎలిజబెత్ ఎరా, సంప్రదాయ.. ఇలా, అభిరుచిని బట్టి నచ్చిన గృహాలంకరణ పద్ధతిని ఎంచుకుంటున్నారు. తాజాగా, అరబ్ శైలి పట్ల చాలామంది ఆసక్తి చూపుతున్నారు. అందులోనూ దీపకాంతుల విషయంలో.. ఏరికోరి ఎంచుకుంటున్నారు. అరేబియన్ అలంకరణలో ఆర్భాటం ఉండదు. కానీ, తెలియని హుందాతనం తొంగిచూస్తుంది. కళాత్మకత కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. దీంతో ఇంటీరియర్ డిజైనర్లు దుబాయ్ నుంచి కూడా దిగుమతి చేసుకుంటున్నారు. సీలింగ్ ల్యాంప్‌లు, షాండిలియర్స్, టేబుల్ ల్యాంప్స్.. దేని అందం దానిదే. యాంటిక్ లాంతర్ల కోసమైతే ఎంతైనా వెచ్చించడానికి సిద్ధపడుతున్నారు.









# కొబ్బరితో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు

పచ్చి కొబ్బరి..! కొందరు ఈ పచ్చికొబ్బరిని చాలా ఇష్టంగా తింటారు. అల్పాహారాల్లో వేసుకునే చట్నీగా, తీపి వంటకంగా పచ్చికొబ్బరిని వినియోగిస్తుంటారు. అయితే కొంతమంది మాత్రం దగ్గు వస్తుందని, బరువు పెరుగుతామని, ఒంట్లో చెడు కొవ్వు పెరుగుతుందని భయంతో ఈ పచ్చి కొబ్బరిని దూరం పెడుతారు. మరి నిజంగానే పచ్చికొబ్బరితో ఆరోగ్య సమస్యలు వస్తాయా..? శరీరంలో చెడు కొవ్వు పేరుకపోతుందా..? అంటే.. ఆరోగ్య నిపుణులు కాదని చెబుతున్నారు. పైగా పచ్చి కొబ్బరిని తరచూ తగిన మోతాదులో తీసుకుంటే చాలా అనారోగ్య సమస్యలు దూరమవుతాయంటున్నారు. పచ్చి కొబ్బరి యాంటీ బయోటిక్‌గా పని చేస్తుందని చెబుతున్నారు. కాబట్టి పచ్చి కొబ్బరితో కలిగే ఆరోగ్య ప్రయోజనాలేమిటో ఇప్పుడు తెలుసుకుందాం..

**రోగ నిరోధక శక్తి వృద్ధి**

పచ్చి కొబ్బరిని తరచూ తింటూ ఉంటే శరీంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దాంతో శరీరం వైరస్, బ్యాక్టీరియాలతో సమర్థంగా పోరాడుతుంది. ఇన్‌ఫెక్షన్‌ల బారినపడే ప్రమాదం తప్పుతుంది.

**మంచి కొలెస్ట్రాల్ పెంపు**

పచ్చి కొబ్బరిని తరచూ తీసుకోవడం వల్ల శరీరంలో మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. దాంతో రక్తంలో ఎలాంటి మలినాలు ఏర్పడవు. గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

**జీర్ణశక్తికి ఊతం**

పచ్చి కొబ్బరిలో పీచు పదార్థం (ఫైబర్) ఎక్కువగా ఉంటుంది. కాబట్టి తిన్న ఆహారం త్వరగా జీర్ణమవుతుంది. దాంతో జీర్ణ సంబంధ సమస్యలు కూడా త్వరగా రావు. అలాగే మలబద్ధకం సమస్య కూడా తగ్గుతుంది.

**మెదడు ఆరోగ్యం**

తరచూ పచ్చి కొబ్బరి తినడం వల్ల మెదడు ఆరోగ్యంగా ఉంటుంది. చురుగ్గా పని చేస్తుంది. అల్జీమర్స్ లాంటి తీవ్రమైన మతిమరుపు సమస్యలు రాకుండా ఉంటాయి.

**పిల్లల ఎదుగుదలకు**

ఎదిగే పిల్లలకు పచ్చి కొబ్బరి చాలా మేలు చేస్తుంది. పచ్చి కొబ్బరితో వారికి కావాల్సిన పోషకాలు అందుతాయి. దాంతో పిల్లల్లో ఎదుగుదల చక్కగా ఉంటుంది. రక్త హీనత సమస్య తగ్గుతుంది. అలాగే చిన్న వయసులోనే ఎముకలు, కండరాలు గట్టిపడతాయి. కావాల్సిన శక్తి లభిస్తుంది.

**చర్మ సౌందర్యం**





# సినిమా





## ఎన్టీఆర్31 కోసం ప్రశాంత్ నీల్ కొత్త జానర్.!

కేజీఎఫ్ సినిమాతో కన్నడ సినీ పరిశ్రమను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లాడు దర్శకుడు ప్రశాంత్ నీల్ ఆ తర్వాత కేజీఎఫ్ 2తో గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద రికార్డులను బద్దలు కొట్టేశాడు. ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌తో మరో ట్రెండ్ క్రియేట్ చేసే సలార్‌ను తెరకెక్కించాడు. ఈ సినిమా డిసెంబర్ 22న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా అనంతరం టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్‌తో ఎన్టీఆర్ 31 సినిమా చేయనున్నాడు. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించి మేకర్స్ పోస్టర్ విడుదల చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. అయితే ఈ క్రేజీ కాంబో షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందా..ఎప్పుడెప్పుడు సినిమా నుంచి అప్?డేట్‌లు వస్తాయా అని తారక్ ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి నీల్ ఒక సాలిడ్ సర్‌ప్రైజ్ ఇచ్చాడు. ప్రస్తుతం సలార్ ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న ప్రశాంత్ నీల్ రీసెంట్?గా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నాడు. ఈ ఇంటర్వ్యూలో ఎన్టీఆర్ 31 ప్రాజెక్ట్ గురించి చర్చ రాగా.. నీల్ మాట్లాడుతూ.. సినిమా స్టోరీ లైన్? గురించి ఓ హింట్ ఇచ్చాడు. ఈ సినిమా నా ముందు సినిమాలకంటే భిన్నంగా ఉంటుంది. నేను సినిమా జానర్? గురించి మాట్లాడను. కానీ, ఫ్యాన్స్? అందరూ ఇది యాక్షన్ ఫిల్మ్? అని అనుకుంటున్నారు. అయితే ఆడియన్స్?కు ఓ విషయం చెప్పాలనుకుంటున్నా. ఇది వరకు లాగా కాకుండా ఈ సినిమాను కొత్త జానర్? కథతో తెరకెక్కిస్తున్నా. ప్రేక్షకులకు దగ్గరయ్యే విధంగా కథ ఉంటుంది అని నీల్ చెప్పుకోచ్చారు. దీంతో సోషల్ మీడియాలో తారక్ ఫ్యాన్స్ సంబరాలు చేసుకుంటున్నారు.





## సాయం చేయాలంటూ ఫ్యాన్స్‌ను కోరిన విజయ్

బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుపాను కారణంగా చెన్నైలో నివశిస్తున్న ప్రజలు అల్లాడిపోతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తుపాను తీరాన్ని తాకినప్పటికీ, వర్షం కారణంగా చెన్నైని వరదలు ముంచెత్తాయి.చాలా చోట్ల క్రమంగా అక్కడి పరిస్థితులు చక్కబడుతున్నాయి. అయితే, వేలచ్చేరి, మడిపాక్కం, పల్లికరణై, పెరుంబాక్కం, దురైపాక్కం వంటి ప్రాంతాల్లో నీరు చేరిపోయి చెరువులను తలపిస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా విద్యుత్ కోత ఏర్పడింది. సాధారణ ప్రజలు ఆహారానికి కూడా ఇబ్బంది పడుతున్నారు. దీంతో తమిళనాడులోని ఇతర జిల్లాల నుంచి వాలంటీర్లు చెన్నైకి వెళ్లి సహాయం చేయడం ప్రారంభించారు. అక్కడ కూడా చాలా మంది ఫుడ్, వాటర్ బాటిళ్లు అందజేస్తున్నారు. చిత్ర పరిశ్రమకు చెందిన సూర్య, కార్తి తమిళ ప్రజలకు సాయం చేసేందుకు అందరి కంటే ముందుగా రియాక్ట్ అయ్యారు. ఇబ్బందులు పడుతున్న ప్రజల కోసం రూ. 10 లక్షలు సాయం ప్రకటించారు. ఆ తర్వాత వర్ధమాన నటుడు హరీష్ కళ్యాణ్ లక్ష 10 రూపాయలు ఇచ్చారు. ఇందులో విజయ్ ఏం చేయబోతున్నాడా అని చాలా మంది ఎదురు చూశారు. కానీ అతను ఎలాంటి ఆర్థిక సాయం ప్రకటించలేదు. దీంతో ఆయన తీరుపై సోషల్ మీడియాలో నెటిజన్లు రియాక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన తన ట్విట్టర్ పేజీలో మాట్లాడుతూ.. చెన్నైతోపాటు శివారు ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా చిన్నారులు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సమాచారం. వేలాది మంది ప్రజలు తాగునీరు, ఆహారం లేకుండా, తగిన మౌలిక వసతులు లేకుండా ఇబ్బందులు పడుతున్నారు. వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించాలని కోరుతూ సోషల్ మీడియాలో ఇంకా అనేక స్వరాలు వినిపిస్తున్నాయి. ఈ సమయంలో, బాధిత ప్రాంతాల ప్రజలను ఆదుకోవడానికి ప్రభుత్వం చేపడుతున్న సహాయక చర్యల్లో ప్రజా ఉద్యమ నిర్వాహకులందరూ స్వచ్ఛందంగా పాల్గొనవలసిందిగా కోరుతున్నాను. చేయి చేయి కలుపుదాం, దుఃఖాన్ని దూరం చేద్దాం.' అని విజయ్ తెలిపాడు. అంతే కాకుండా ప్రభుత్వానికి సాయం చేయడానికి వలంటీరులుగా రావాలని తమ ఫ్యాన్స్‌ను సాయం కోరాడు.

## మనాలీ ఆనందం నింపింది

అభిమానులు మెచ్చాలంటే సినిమాల్లో నటించడమే కాదు, మంచి చిత్రాల్ని కూడా నిర్మించవచ్చని అంటోంది ప్రముఖ బాలీవుడ్ యువ కథానాయిక కృతి సనన్. తన సొంత నిర్మాణ సంస్థ బ్లూ బటర్‌ఫ్లై ఫిలింస్ పతాకంపై 'దో పత్తి' అనే సినిమాను ఆమె నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. తన నిర్మాణంలో రానున్న ఈ తొలి సినిమా కోసం కెమెరా వెనకాల ఉంటూ తన ప్రతిభను కనబరుస్తుంది. ప్రస్తుతం మనాలీలో జరుగుతున్న ఆ చిత్ర షెడ్యూల్ పూర్తైనట్టు కృతి సామాజిక మాధ్యమాల ద్వారా తెలుపుతూ ఫొటోలను, వీడియోలను పంచుకుంది. 'మనాలీ...ఎంతో అందంగా ఉంది. 'దో పత్తి' షెడ్యూల్ పూర్తి! చల్లని వాతావరణం. ఆనందంతో నిండిన హృదయాలు!... జ్ఞాపకాలను అందిస్తూ మ్యాజిక్‌ని సృష్టించే ప్రయత్నం చేస్తున్న మనసులు. చిత్రబృందానికి ధన్యవాదాలు' అంటూ రాసుకొచ్చింది కృతి. శశాంక చతుర్వేది దర్శకత్వంలో రానున్న ఈ సినిమా సస్పెన్స్ థ్రిల్లర్‌గా ప్రేక్షకులను అలరించనుంది. ఇందులో కాజోల్‌తో పాటు కృతి కీలక పాత్ర పోషిస్తోంది. కరీనా కపూర్, టబులతో కలిసి 'ది క్రూ'తో పాటు షాహిద్ కపూర్‌కి జోడీగా ఓ చిత్రంలో కనిపించనుంది కృతి.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038